పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్) : మండలంలో తెన్ను బొడ్డవర గ్రామానికి చెందిన ముదునూరు కృష్ణవేణి ఇచ్చిన పిర్యాదు ఆమె భర్త ముదునూరు అనిల్ కుమార్, 39 వయస్సు, ఎస్.కోట అగ్నిమాపక కేంద్రం లో డ్రైవర్ గా పని చేస్తున్నట్లు, గత కొంత కాలంగా తీవ్ర వెన్ను నొప్పి మరియు కడుపు నొప్పి తో బాధపడుతూ, ప్రస్తుతం సిక్ పెట్టి ఇంటి వద్దనే ఉంటున్నట్లు, వెన్ను మరియు కడుపు నొప్పి భరించలేక ఆమె భర్త తే 13-11-2025 ది న అయితన్నపాలెం గ్రామం వెళ్ళే మట్టి రోడ్డు పక్కన ఏదో గుర్తు తెలియని పురుగులు మందు తాగాడని తెలిసి వెంటనే ఎస్.కోట ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స పొందిన అనంతరం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రి కి మెరుగైన చికిత్స కోసం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు ఇచ్చిన ఫిర్యాదు పై ఎస్ కోట పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యదాయకం, లాభదాయకం

రైతుల ఆదాయం పెంపొందేలా అవగాహన కలిగించాలి
శిక్షణలో కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: మన పూర్వీకులు మంచి భూములను మనకు ఇచ్చారని, వాటిని రసాయనాలతో నింపేసి మన తర్వాతి తరం వారికి అందిస్తున్నామని, భూమిలో సహజ సిద్ధంగా ఉన్న పోషకాలను నష్టపోకుండా, భూ సారాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాం సుందర్ రెడ్డి తెలిపారు. సహజ ఎరువులను వినియోగించడం, ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఆరోగ్యానికి, పర్యావరణానికి ,నేలకు, రైతుకు లాభదాయకని పేర్కొన్నారు. స్థానిక యూత్ క్లబ్ లో ప్రకృతి వ్యవసాయం పై ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ల శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. రసాయనిక ఎరువులు, పురుగుమందుల వాడకం ఎక్కువై , వాటి అవశేషాలు మన ఆహారం ద్వారా మన శరీరం లోకి చేరుతున్నాయని, దానివలన పలు రకాల వ్యాధులకు మనం గురవుతున్నామని , అలాగే గాలి, నీరు కూడా కాలుష్యం అవుతున్నాయని వీటి మూలంగా కాన్సర్ కూడా ఎక్కువైందని అన్నారు. కనుక ఎరువుల వినియోగం, ముఖ్యంగా యూరియా వినియోగం తగ్గించాలని అన్నారు. కూరగాయలకు మంచి మార్కెట్ ఉందని, భవిష్యత్తు లో ఎక్కువ డిమాండ్ ఏర్పడుతుందని, మనకు దగ్గరలోనే ఉన్న విశాఖ కు రవాణా చేయడం ద్వారా ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చునని అన్నారు. అలాగే టమాట కర్నూల్ నుండి దిగుమతి చేసుకుంటున్నామని, కిలో 60 రూపాయల వరకు చెల్లిస్తున్నామని, మనమే ఆ పంట ను వేస్తే కిలో 30 రూపాయలకే వస్తుందని, రైతుకు కూడా లాభం ఉంటుందని పేర్కొన్నారు.

వరి కి ప్రత్యామ్నాయంగా కూడరగాయలు ,ఆకు కూరలు, ఆయిల్ పామ్ వంటి పంటలు, సాగు చేయడం వలన వరి వలన పొందే ఆదాయం కన్నా అధికంగా ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు అందరు గ్రామాల్లో రైతులకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న రైతులతో కలెక్టర్ ముఖా ముఖి మాట్లాడారు. ఈ శిక్షణా కార్యక్రమం లో జిల్లా వ్యవసాయాధికారి తారక రామారావు, ప్రకృతి వ్యవసాయం డి.డి. ఆనందరావు, ఏ.డి. ప్రకాష్, జిల్లా ఉద్యాన అధికారి చిట్టిబాబు, వ్యవసాయ ఏ.ఓ. లు , పాల్గొన్నారు.

కోర్ విభాగాల విద్యార్థులకు కొత్త అవకాశాలు

సీతం-ఆర్వీఎస్ గ్లోబ్ టెక్నాలజీ అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ మరియు ఆర్వీఎస్ గ్లోబ్ టెక్నాలజీ,విశాఖపట్నం మధ్య పరస్పర అవగాహన ఒప్పందకార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్వీఎస్ సంస్థ నుండి బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ కె. చందన్ రావు, కార్పొరేట్ డెవలప్మెంట్ మేనేజర్ ఎన్. రవిశంకర్ పాల్నారు. సీతం కళాశాల తరపున డైరెక్టర్ డా. మజ్జి శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డా. డి.వి. రామమూర్తి , మెకానికల్ విభాగాధిపతి చి. వెంకటలక్ష్మి హాజరయ్యారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఆధునిక నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ పద్ధతులు,స్మార్ట్ క్వాలిటీ కంట్రోల్ టూల్స్ వినియోగం, పరిశ్రమ%--%నిర్మాణ%--%పవర్ రంగాల్లో సమస్యల గుర్తింపు వంటి కీలక నైపుణ్యాలు అందించబడతాయి. గత రెండు విద్యా సంవత్సరాలలో సీతం విద్యార్థుల్లో పలువురు ఈ సంస్థ ద్వారా ఎన్డీటి ఇంజనీర్లు గాశిక్షణ పొందం కొని, భారతదేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక కంపెనీల్లో విజయ వంతంగా ఉద్యోగాలు పొందారు. ఈ సందరరేలో రవిశంకర్ మాట్లాడుతూ త్రీడీ ప్రింటింగ్, డ్రోన్ టెక్నాలజీ, రోబోటిక్స్, అల్ట్రాసోనిక్ థిక్నెస్ గేజ్ ఉపయోగం, 7 క్యూ సి , క్యూ ఏ ప్రొడక్ట్ మేనేజ్మెంట్ టూల్స్ వంటి శిక్షణలు ఇంటర్న్‌షిప్‌లను అందిస్తామన్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు ఆయిల్, గ్యాస్ ప్లాంట్స్, మెరైన్, ఏవియేషన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయిని తెలిపారు. ఈ సందరరేగా సత్య విద్యా సంస్థల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ, మా ప్రధాన లక్ష్యం కోర్ ఇంజినీరింగ్ విద్యార్థులను పరిశ్రమలో స్థిరమైన ప్లేస్‌మెంట్‌లకు సిద్ధం చేయడం" అని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డా. రామమూర్తి "ఈ సహకారం ద్వారా లభించే పారిశ్రామిక జ్ఞానం విద్యార్థులకు భవిష్యత్తులో మరింత మేలు జరుగుతుందన్నారు విద్యార్థుల నైపుణ్యాభివ ృద్ధికి ఒక కీలక ముందడుగని తెలిపారు.

డాక్టర్ సత్యవతికి జయంతి రామలక్ష్మణమూర్తి స్మారక పురస్కారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గ్రంథాలయాలకు అమూల్యమైన సేవలు అందించి చిరస్మరణీయుడిగా నిలిచిన జయంతి రామలక్ష్మమూర్తి స్మారక పురస్కారాన్ని సీతం కాలేజ్ చీఫ్ లైబ్రేరియన్ డాక్టర్ ఎల్ సత్యవతికి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షుడు సముద్రాల గురు ప్రసాద్ తో కలిసి మాజీ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీ ప్రదానం చేశారు.ఏపీ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో సీతం కాలేజీలో జరిగిన గ్రంథాలయ వారోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలుగా నిలిచాయని,విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థానాలకు చేరిన వ్యక్తులను తీర్చిదిద్దినవి పుస్తకాలేనని అన్నారు .గురు ప్రసాద్ మాట్లాడుతూ పుస్తకాలు అంటే కేవలం కాగితాల గుచ్చాలు కాదు.పుస్తకాలు చీకటి కవాటాలు తెరిచి వెలుతురు వాకిళ్ళ ఎదుట నిలబెడతాయి అని ,పుస్తకాలు మస్తిష్క వికాస సాధనాలని,పుస్తకం చదివితే మస్తకం వికసిస్తుందని అన్నారు .కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు పిన్నింటి కళావతి,ప్రధాన కార్యదర్శి ఎం సుభద్ర దేవి ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డివి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సిడిపిఓ జాగాన ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలో పట్టణ, మండల పరిధిలో పలు కేంద్రాల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో అలజంగి, కోమటి పల్లి, రంగరాయపురం, పెంట, పక్కి, చింతాడ, తదితర గ్రామాలతో పాటు పట్టణం పలు వార్డుల్లో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ప్రత్యేక పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అలజంగి గ్రామంలో స్థానిక అంగనవాడి కేంద్రాల కార్యకర్తలు ఆయాలు చిన్నారులకు నెహ్రూ వేషధారణ ఆకట్టుకుంది.

భీమసింగిలో ఈ-పంట అర్హులైన రైతుల జాబితా ప్రదర్శన

విశాలాంధ్ర-జామి: మండలంలోని భీమసింగిలో ఈపంట నమోదులో భాగంగా అర్హులైన రైతుల జాబితాను శుక్రవారం ప్రదర్శించారు. ఈపంట సోషల్ ఆడిట్ తనిఖీలో భాగంగా గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేసారు. వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసభలో అర్హుల జాబితాను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈజాబితాలు ఈనెల 14నుంచి 16వ తేదీ వరకు ప్రతీ రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు.జాబితాలో రైతుల పేర్లు, సర్వే నెంబర్లు, పంటలసాగు, విస్తీర్ణం,లో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఈపంట నమోదు వలన ధాన్యం కొనుగోలు, విత్తనాలు, ఎరువులు,పంటల భీమా, పంటనష్టపరిహారం, వివిధ రకాల రాయితీల పథకాలు వర్తిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి, ఎంపిటిసి ప్రతినిధి దనియాల పైడిరాజు, సారిక గౌరినాయుడు,రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

కోనూరులో భారీ అగ్నిప్రమాదం : నాలుగు ఇళ్లు బూడిద

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి మండలంలోని కోనూరు గ్రామంలో తెల్లవారుజామున 6 గంటల సమయంలో జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు పురిల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. నంబూరి గోపి ,రెడ్డి సాంబ, కొక్కర మాలచ్చమ్మ, మహంతి లక్ష్మిల ఇళ్లకు నిప్పు అంటుకోవడంతో క్షణాల్లో మంటలు వ్యాపించి భారీ నష్టం జరిగింది.గ్రామస్తుల వివరాల ప్రకారం సుమారు మూడు లక్షల రూపాయలకుపైగా ఆస్తినష్టం జరిగినట్లు అంచనా. గృహ సామాన్లు, పత్రాలు, లక్ష రూపాయలు నగదు, అర తులం బంగారం, దినసర్వ ఉపయోగా వస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి.వెంటనే సమాచారం తెలుసుకున్న రెడ్ క్రాస్ సభ్యులు అక్కడికి చేరుకొని బాధిత కుటుంబాలకు వంట సామాగ్రి కిట్టులు, రగ్గులు, పరదాలు సహా అత్యవసర ఉపశమన సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గోవిందరాజులు, ఎమ్మార్వో, ఆర్ఐ, వీఆర్వో, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొని బాధితులను పరామర్శించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం నుండి తక్షణ సహాయం అందించాలని కోరుతున్నారు.

బెల్ట్ షాపులపై కఠిన చర్యలు,25 మంది పై బైండోవర్ కేసులు

విశాలాంధ్ర.రాజాం/రేగిడి : అక్రమ మద్యం అమ్మకాలను అణచివేసే చర్యలలో భాగంగా, రాజాం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిశీలనలో భారీ చర్యలు చేపట్టారు. గతంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ పట్టుబడిన 9 మంది పాత నేరస్థులతో పాటు, అనుమానితులుగా గుర్తించిన 16 మందిని బిఎన్ఎస్-ఎస్ చట్టం %-% 2023 ప్రకారం బైండోవర్ చేశారు.రేగిడి ఆముదాలవలస తహసిల్దార్ మరియు మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో, సెక్షన్ 129 కింద పాత నేరస్థులు 9 మంది,సెక్షన్ 128 కింద అనుమానితులు 16 మంది మొత్తం 25 మందిను బైండోవర్ చేశారు. ఈ ప్రక్రియలో ప్రతి వ్యక్తి నుంచి రూ. 1,00,000 పూచీకత్తుపై ఒక సంవత్సరం కాలానికి బైండోవర్ ఆదేశాలు జారీ అయ్యాయి.ఈ సందర్భంగా రాజాం ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ, బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై మరింత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

సర్వీస్ రోడ్‌లో ప్రమాదం : ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి

పేరాపురం సమీపంలో ఘటన

విశాలాంధ్ర-పూసపాటిరేగ: పేరాపురం గ్రామ సమీపంలోని సర్వీస్ రోడ్‌లో ఈరోజు ఉదయం జరిగిన ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న తలడా శివ (29) అక్కడికక్కడే మ ృతి చెందినట్టు పూసపాటిరేగ స్టేషన్ ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపాడు.ఎస్సై చెప్పిన వివరాల ప్రకారం పేరాపురం వైపు నుంచి వస్తున్న శివ బైక్‌పై సర్వీస్ రోడ్‌లో ప్రయాణిస్తున్న సమయంలో ఎదురుగా వేగంగా వచ్చిన ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టింది. ఢీకొట్టి బలమైన ప్రభావానికి శివకు తీవ్ర గాయాలు కాగా ఘటనాస్థలంలోనే మ ృతి చెందినట్టు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని పంచనామా చేపట్టారు. కేసు నమోదు చేసి ట్రాక్టర్ డ్రైవర్‌పై దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వ్యాఖ్యలపై

జిందాల్ నిర్వాసితుల ఆగ్రహం...

విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్) : మండలం లో బొడ్డవర జిందాల్ నిర్వాసితుల నిరసనలు, రిలే నిరాహార దీక్షలు 153 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ, తమ నియోజకవర్గ ఎమ్మెల్యే అయి ఉండి 153 రోజులుగా తమకు అన్యాయం జరిగిందని నిరసన తెలుపుతున్నా, కనీసం తమ గోడు ఆలకించడానికైనా రాకుండా, త్వరలో ఎం.ఎస్.ఎం ఈ పార్క్ కి శంకుస్థాపన జరుగుతుంది అనడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నిసార్లు కలిసినా, తన సమస్య గురించి ఏమీ చేయకుండా ముఖ్యమంత్రి వస్తారు శంకుస్థాపన చేస్తారు అనడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆవిడ ఇక్కడ12 ఏళ్లగా ఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ ఈ ప్రాంతంలో హరిజన గిరిజనులు జరిగిన అన్యాయం ఆవిడ కి తెలిసినా స్పందించక పోవడం ఆశ్చర్యం కలిగించే అంశం అని అన్నారు. ఈ భూములు తమ ఆధీనం లో ఉన్నట్లు, ఇక్కడ తాము పంటలు పండించుకుంటున్నట్లు ఆవిడకి తెలుసు అని రైతులకు, నిర్వాసితులకు అండగా నిలవాల్సిన ఎమ్మెల్యే, కంపెనీతో కుమ్మక్కై వారి స్వలాభం కోసం మా దళిత, గిరిజనుల భవిష్యత్తును తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్న తీరును పూర్తిగా ఖండిస్తున్నాం అని తెలిపారు. ఒక మహిళ అయ్యుండి మానవతా దృక్పథంతో అయినా 153 రోజులుగా నిరాహార దీక్షలో నిరసన చేస్తున్న వారిని పట్టించుకోని పరిస్థితి చూస్తుంటే కంపెనీలతో ఆవిడ ఎంతవరకు లాలూచీ అయ్యారన్న విషయం తేటతెల్లమవుతుందని ఆరోపించారు. ఇటువంటి ప్రజాప్రతినిధులు ఎక్కడ ఉన్నా ఆ ప్రాంతాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని జిందాల్ నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూములు కొరకు ఎంతవరకైనా పోరాడుతామని ఆ, తమ ప్రాణాలు వదలడానికి అయినా సిద్ధమని స్పష్టం చేశారు.

పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి

ఎమ్మెల్యే కోళ్లకు సీపీఐ వినతి

విశాలాంధ్ర-కొత్తవలస: కొత్తవలస రెవిన్యూ పరిధిలోని సర్వే నంబరు173లో గతంలో అర్హులకు ఇచ్చిన పట్టాలకు గానూ నేటికీ ఇళ్ల స్థలాలను అప్పగించలేదని.. త్వరితగతిన లబ్దిదారులకు స్థలాలను అప్పగించాలని సిపిఐ పార్టీ డివిజన్ కమిటీ నాయకులు దేగల అప్పలరాజు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని కోరారు. శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారాల వేదిక కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దృష్టికి నియోజకవర్గంలో కొన్ని సమస్యలను తెచ్చారు. కొత్తవలసలో రెవెన్యూ పరిధిలో గల సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. చిన్నిపాలెం రెవిన్యూ ఇనాం భూముల సమస్యను పరిష్కరించాలంటూ రైతులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పి.వి.రత్నాజీ, టీడిపి మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి కనకాల శివ, చింతలపాలెం సర్పంచ్ మాకెన సీతారామపాత్రుడు(నవీన్), మాజీ సర్పంచులు గొరపల్లి రాము, కొరుపోలు అప్పారావు, పిల్లా అప్పలరాజు, నాయకులు గొంప దుర్గాఉమేష్, బంగారు రమేష్, లెంక శ్రీను, మిడతాన కాశీ, వల్లెపు కైలాష్, ముమ్మన సూరిబాబు, గొరపల్లి రమణ, జనసేన పార్టీ నాయకులు ఒబ్బిన సత్తిబాబు, గొరపల్లి రవికుమార్, కాశీ, మల్లువలస శ్రీను, వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, కూటమిపార్టీల నాయకులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కలిగించాలి

- ఉద్యాన పంటలపై దృష్టి పెట్టాలి
- గంట్యాడ, బొండపల్లి మండలాల్లో క్షేత్ర స్థాయి పర్యటనలు చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-గంట్యాడ/బొండపల్లి : రైతులు పండించే పంటకు మార్కెట్ సౌకర్యం లేకుంటే రైతు ఇబ్బంది పడతారని, పంటను విక్రయించుకునే వెసలుబాటు కల్పించాలని వ్యవసాయ అధికారులకు కలెక్టర్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ గంట్యాడ, బొండపల్లి మండలాల్లో పలు గ్రామాల్లో పర్యటించి మామిడి, టమాట, రైతులు పండిస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని, ఉద్యాన పంటలను సందర్శించారు. కోటారుబిల్లి గ్రామం లో ఈ పంట సూపర్ చెక్ లో భాగంగా నమోదును పరిశీలించారు. వరి, మామిడి పొలాలను సందర్శించి, ఈ పంట నమోదు పై సంతృప్తిని వ్యక్తం చేసారు. అదే విధంగా రైతులతో మాట్లాడి వరి, మామిడి పంట విషయం లో ఉన్న ఇబ్బందులను గురించి చర్చించారు. కొండతామరాపల్లి లో టమాటా పంటను పరిశీలించారు. వరి పంట లో రైతులకు నికర ఆదాయం తక్కువగా ఉన్నందున ఉద్యాన పంటల వైపు మళ్ళించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. తదుపరి కొవ్వాడ లో సాగు అవుతున్న ప్రకృతి సేద్యం రైతుల పొలాలను పరిశీలించారు. ప్రధానంగా మార్కెటింగ్ సదుపాయం పై దృష్టి పెట్టాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ప్రజలందరికి ఆరోగ్య కరమైన ఆహారం తినడం పై అవగాహన పెరిగిందని, దీనిని దృష్టి లో పెట్టుకొని మరింత మంది రైతులు ప్రకృతి వ్యవసాయం సాగు చేసేలా అవగాహనా కలిగించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు , ఉద్యాన అధికారి చిట్టి బాబు, ఇతర వ్యవసాయ, ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

ఫలించిన మైలాన్ కార్మికుల పోరాటం

-మేట్రిక్స్ ల్యాబొరేటరీస్ యూనిట్-8 వేతన అగ్రిమెంట్

- 8 ప్రధాన డిమాండ్లు ఆమోదం

విశాలాంధ్ర-పూసపాటి రేగ : మైలాన్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేట్రిక్స్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్, యూనిట్-8లో 2025-2028 వేతన అగ్రిమెంట్ విజయవంతంగా కుదిరింది. నిర్వహణ పెద్దమనసుతో ఎనిమిది కీలక డిమాండ్లను అంగీకరించడంతో కార్మికుల్లో ఆనందం వెల్లివిరిసింది.అగ్రిమెంట్ ముఖ్యాంశాలు:రోజుకు 130 రూపాయల వేతన పెంపు, నెలకు 3380 రూపాయలు, కాంటీన్ 50% సబ్సిడీ, టిఫిన్ 2 కూపన్లు 15 రూపాయలు, మీల్స్ 29 రూపాయలు, రిటైర్డ్ కార్మికులకు 1.5 లక్షలు-2 లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షలు, అనారోగ్య మరణానికి 3 లక్షలు, నైట్ షిఫ్ట్ అలవెన్సు 250 రూపాయలు, నెలలో 25 రోజులు హాజరు వారికి 250 రూపాయలు, ఆన్-డ్యూటీ ప్రమాదానికి 50 లక్షల నష్టపరిహారం, విధులకు వస్తూ-పోతూ ఒక గంటలో జరిగిన ప్రమాదానికి పూర్తి నష్టపరిహారం.ఈ అగ్రిమెంట్‌కు అంగీకారం తెలిపిన జీఎం సాంబమూర్తిని కార్మికులు ఘనంగా సత్కరించారు. విజిల్స్, చప్పట్లు మధ్య ఆనందోత్సాహాలతో ఆయనను భుజాలపై ఎత్తుకుని తిప్పుతూ కార్మికులు సంబరాలు జరిపారు.అగ్రిమెంట్ సాధనకు సహకరించిన డీజీఎం కిషోర్, కాంట్రాక్టర్ జీఆర్కె రాజును కూడా వేదికపై ప్రత్యేకంగా సత్కరించారు. కాంట్రాక్టర్లందరికీ యూనియన్ తరఫున అభినందనలు అందించారు.బెస్ట్ అగ్రిమెంట్ సాధనలో కీలక పాత్ర పోషించిన ఎంసీయూ యూనియన్ అధ్యక్షుడు డా.ఎన్ అప్పలరాజు, జనరల్ సెక్రటరీ ధోనిను కార్మికులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర, రమేష్ కుమార్, నగేష్, పకీర్, శ్రీను, అప్పన్న, రాజారావు, రమణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీకి శ్రీరామ్ నగర్ విద్యార్థిని శ్రీనిధి ఎంపిక

విశాలాంధ్ర-గరివిడి: గరివిడి మండలం లోని శ్రీరామ్ నగర్‌కు చెందిన జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీనిధి కబడ్డీలో ప్రతిభ కనబరుస్తూ మరో మెట్టు ఎక్కింది. రామభద్రపురంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికల్లో అత్యుత్తమ ప్రదర్శనతో మెరిసి జిల్లా అండర్-19 కబడ్డీ జట్టుకు ఎంపికైంది.ఈ నెల 15 నుండి 17 వరకు పల్నాడు జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మన విజయనగరం జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనుంది.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌టెన్నిస్‌లో శివరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-గరివిడి: శ్రీకాకుళం జిల్లా పాతపట్నం లో ఈ నెల 13 నుండి 15 వరకు జరిగిన ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అండర్-14 విభాగంలో విజయనగరం జట్టు ద్వితీయ స్థానం సాధించింది.విజయనగరం తరఫున పాల్గొన్న శివరం జెడ్పీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థులు వాసు, వాసుదేవరావు అత్యుత్తమ ప్రదర్శనతో జట్టుకు కీలకంగా నిలిచారు.ఈ విజయంపై స్కూల్ హెచ్‌ఎం ఎస్.వి. రమణ, పీఈటీ కృష్ణమూర్తి, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు కూడా విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

నీటి చార్జీ వసూళ్ళను ముమ్మరం చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం :నీటి చార్జీ వసూళ్ళను ముమ్మరం చేయాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య సిబ్బందికి ఆదేశించారు. దీంతో అన్ని సచివాలయాల పరిధిలో కార్యదర్శులు నీటి చార్జీ వసూళ్ళను చేపట్టారు. ఈ ప్రక్రియను శుక్రవారం సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు స్వయంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేశారు. అలాగే పలు ప్రాంతాలలో పారిశుద్ధ్య పనితీరును ఆయన గమనించారు. రహదారులకు ఆనుకుని భవన వ్యర్థాలు ఉండడాన్ని చూసి సిబ్బందిని మందలించారు. సీసీ కెమెరాలలో గుర్తించి డబ్రిస్ వేసిన వారిపై అపరాధ రుసుములు విధించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం అన్న క్యాంటీన్ ను సందర్శించి, అల్పాహారాన్ని స్వీకరించారు. అక్కడకు వచ్చే వారిని ఉద్దేశించి శుచి, శుభ్రత ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీటి చార్జీలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చెల్లించాలన్నారు. లేని యెడల కుళాయి కనెక్షన్లను తొలగించి వేస్తామని చెప్పారు. నీటి పంపిణీకి ఎంతో వ్యయ ప్రయాసలు అవుతున్నాయని కాబట్టి సకాలంలో నీటి చార్జీలు చెల్లించి మెరుగైన నీటి సరఫరా విధానానికి సహకరించాలని సూచించారు.

కొత్తగా నియమితులైన టిడిపి 18వ డివిజన్ కిల్లంపల్లి ఆచారి కి ఎమ్మెల్యే అతిథి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: తెలుగుదేశం పార్టీ 18వ డివిజన్ కమిటీకి ఇటీవల నియమితులైన సభ్యులు, అలాగే ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కిల్లంపల్లి ఆచారికి ఎమ్మెల్యే అ తి ది: గ జ ప తి రా జు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించి, కొత్తగా ఎంపికైన నేతలను అభినందించారు.పార్టీ బలోపేతానికి యువ నాయకత్వం ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్న ఎమ్మెల్యే, 18 వ డివిజన్ ప్రజలకు చేరువై ప్రజాసేవను ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు. కఠిన శ్రమ, క్రమశిక్షణ, ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుదనం ఉంటే పార్టీ మీద ఉన్న విశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు. కొత్త బాధ్యతలు టీడీపీకి శక్తి వర్ధకమవుతాయని పేర్కొంటూ, డివిజన్ కమిటీ సభ్యులు ఏకతాటిపై పని చేస్తే పార్టీ విజయాలు మరింత బలపడతాయని ఎమ్మెల్యే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిల్లంపల్లి ఆచారి తో పాటు ఇతర నేతలు కూడా పదవీ బాధ్యతలను ప్రజా సేవకు అంకితం చేస్తామన్నారు. సమావేశంలో పలువురు టీడీపీ మండల నేతలు, డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠశాల తొలిమెట్టు

న్యాయమూర్తి విజయ్ రాజ్ కుమార్

విశాలాంధ్ర-గజపతినగరం : బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో కోర్టు న్యాయమూర్తి ఏ. విజయ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల తొలిమెట్టు అని క్రమశిక్షణతోనే నైతిక విలువలతో కూడిన విద్యను అలవర్చుకొని బావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం. వెంకటేశ్వరరావు, న్యాయవాదులు సాయి శేఖర్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు జాబితాల పరిశీలన

విశాలాంధ్ర - గజపతినగరం: ఈ-పంట నమోదు చేసిన రైతులు జాబితాలు సామాజిక తనిఖీ నిమిత్తం శుక్రవారం ఎం.వెంకటాపురం, పురిటిపెంట గ్రామాల్లో రైతుల జాబితాల పరిశీలించారు. ఏఎంసి చైర్మన్ పివి గోపాలరాజు అధ్యక్షతన జాబితాల పరిశీలన జరిగింది. ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో గ్రామ సర్పంచ్, నాయకులు, రైతులు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరుగుతాయని వ్యవసాయ సహాయ సంచాలకులు నిర్మల జ్యోతి అన్నారు. ఈ మూడు రోజుల్లో రైతులు నుంచి వచ్చిన అభ్యంతరాలు తీసుకొని సవరించి 17వ తేదీన చివరగా సవరించిన జాబితాలు రైతు సేవా కేంద్రాలలో పరిశీలనకు పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కిరణ్ కుమార్ వ్యవసాయ సహాయకులు అప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్ల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బొబ్బిలి: అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారని కారణం చూపి అంగన్వాడి సెంటర్‌ను విలీనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఆ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పూల్ బాగ్, మల్లంపేట, పాత బొబ్బిలి సచివాలయాలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జె.కామేశ్వరి, ఉమాగౌరీ, అనురాధ మాట్లాడుతూ ప్రీస్కూల్ పిల్లలను బలోపేతం చేయాలని, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలు అంగన్వాడి సెంటర్ జీవో ఇవ్వాలని, ప్రీ స్కూల్ తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, మెనూ క్వాంటిటీ పెంచాలని, ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫారాలు ఇవ్వాలని, అంగన్వాడీలకు అదనపు పనులు అప్పగించరాదన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా పోటీలు

విశాలాంధ్ర - రాజాం: రాజాం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం శనివారం స్థానిక శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షులు గట్టిపాపారావు అధ్యక్షత వహించారు. మధుమేహం నియంత్రణలో యోగా ప్రాధాన్యాన్ని విద్యార్థులకు తెలియజేయడం లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ యోగా గురువు టి.టి.వి.రమణమూర్తి మార్గదర్శకత్వంలో విద్యార్థులకు వివిధ యోగాసనాలపై అవగాహన కల్పించారు. అనంతరం మధుమేహాన్ని నియంత్రించడంలో ముఖ్యమైన చక్రాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తానాసనం, అర్ధమత్స్యేంద్రాసనం, ఉష్ట్రాసనం వంటి ఆసనాల్లో యోగా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎగ్జామ్స్ ఆఫీసర్ శేషం సత్యనారాయణ, ఎం. శ్రీనివాసరావు, టి.సూర్యారావు, సెక్రెటరీ యస్. వసంతరావు, ఎల్. పురుషోత్తం, కే. విజయకృష్ణ, ఎస్.దినకరన్ బాబు, పి.క్యూషన్ కార్తీక్, జి.రాజా తదితరులు పాల్గొన్నారు.

కె.జి.బి.వి.ని సందర్శించిన న్యాయమూర్తి

విశాలాంధ్ర - రాజాం: మండలంలోని గురవాం గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి సూచన మేరకు రాజాం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కుమారి కె. నైమిష ప్రధాన అతిథిగా హాజరయ్యారు. న్యాయమూర్తి నైమిష పాఠశాలలోని మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, స్టోర్ రూమ్, భోజన పట్టిక (మెనూ) తదితరాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. బాలికలకు అందుతున్న సౌకర్యాలు, సేవలు గురించి విచారించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి.సావిత్రి పాఠశాల కార్యకలాపాలు, సదుపాయాలపై వివరాలు అందించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ బాలికలకు ఎలాంటి ఇబ్బందులు లేదా సమస్యలు ఎదురైనా, తల్లిదండ్రుల ద్వారా గాని, ఉపాధ్యాయుల ద్వారా గాని న్యాయ సహాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ విద్యానికేతన్, ది సన్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రాజాం: రాజాం ది సన్ స్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా గురువారం విశేషంగా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరిస్తూ నృత్యాలు, పాటలు, స్కిట్లు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. చిన్నారుల సందడి, వారి వినూత్న ప్రదర్శనలు సందర్శకులను, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ బాలల ప్రతిభను వెలికి తీసే వేదికగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా కిడ్స్ స్కూల్‌లో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: పట్టణంలో అయ్యన్నపేట జంక్షన్‌లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్‌లో శుక్రవారం భారతదేశపు మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి, చిల్డ్రన్స్ డే సందర్భంగా పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల ఈవెంట్లలో బహుమతులు, ఈ ఎకడమిక్ ఇయర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్- త్యాడ ప్రసాద్ పట్నాయక్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిడ్స్ స్కూల్ టీచర్స్ శ్రావణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడలో గ్రంథాలయ వారోత్సవం

విశాలాంధ్ర - గంట్యాడ: మండల కేంద్రంలో గ్రంథాలయ వారోత్సవాలను సబ్ డివిజన్ సహాయ సంచాలకులు రెడ్డి కృష్ణ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలు మరియు జ్ఞాన బాండాగారాలని అభివర్ణించారు. సరస్వతి దేవి, దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రెడ్డి కృష్ణ, గంట్యాడ ఎస్సి హాస్టల్ హెచ్‌డబ్ల్యుఓ గొర్ల గోవింద సన్యాసిరావు, గంట్యాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు, గంట్యాడ శాఖ గ్రంథాలయ అధికారి కే.శ్రీనివాస్ గ్రంథ పఠనం గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనం చేసి జ్ఞానాభివృద్ధిని పెంపొందించుకోవాలని అన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

వాడవాడలా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గరివిడి: గరివిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 132వ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ ఎ.సత్య శ్రీనివాసు అధ్యక్షతన నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు నెహ్రూ జీవిత విశేషాలను స్మరించుకుని, ఆయన బాలల పట్ల చూపిన ప్రేమను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజనంలో విద్యార్థుల కోసం స్వీట్, భోజనాన్ని ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

కొండపాలెం ఉన్నత పాఠశాలలో

కొండపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్.ఎం. డి.రాము నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. చెకుముకి, కౌషల్ టాలెంట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

గోదావరి దేవి పాఠశాలలో

గోదావరి దేవి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు వేడుకలు సందడిగా, వైభవంగా జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే రీతిలో ఎన్నో రకాల వేషధారణలతో మెరిసిపోగా, పాఠశాల ప్రాంగణం రంగురంగుల రత్నాల్లా కళకళలాడింది. భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల అర్పించారు. డి.ఎస్.పి రాఘవులు, సి.ఐ జి.శంకర్రావు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించి వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి, ప్రధానోపాధ్యాయులు బలిజేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

వంగర: నేటి బాలలే రేపటి పౌరులు అని వంగర భారతీయ స్టేట్ బ్యాంకు మేనేజర్ దేవివర ప్రసాద్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్నారులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. అంతకుముందు జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బెవర ఈశ్వరరావు, కె రమేష్, కరెస్పాండెంట్ మెరగల నేతాజీ, వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల యాజమాన్య సభ్యులు కనగల పారినాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని బక్కునాయుడుపేటలోని ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. దేశభవిష్యత్తైన పిల్లల కోసం నెహ్రూచేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రిన్సిపాల్ ఆర్ ఈశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - లక్కవరపుకోట: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో శాఖా గ్రంథాలయ అధికారి బి.మేరీ నిర్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వరకు ఈ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని మొదటి రోజు గ్రంథాలయ ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ కూర్మారావు, జి.శ్రీనివాసరావు, స్థానిక జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు రాజు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే.అప్పారావు, మండల విద్యాశాఖాధికారి-2 పి.బాలభాస్కర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.ఎం. వల్లీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్.ఎం.వల్లీదేవి జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం ఎంఈఓ-2 పి.బాలభాస్కర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు సరస్వతి దేవి, జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు అర్పించి వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎం.చంద్రశేఖర్, జూనియర్ కళాశాల సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట రూరల్: మండలంలో డా.వరలక్ష్మి పబ్లిక్ స్కూల్‌లో నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. దేశ భవితవ్యానికి పిల్లలే బలం అని విశ్వసించిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకను నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించే రకరకాల ఆటలు, వినోదాత్మక కార్యక్రమాలు మరియు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.జానకీ దేవి, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం రూరల్: జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కోటలో గల స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ గ్రంథాలయంలో గ్రంథాలయ సదస్సు నిర్వహించారు. ముందుగా మాన్సాస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పీవీజీ రాజు, గ్రంథాలయ కార్యకర్త రెడ్డి రమణల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొత్తలి ఎర్నాయుడు, వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షులు కె.దయానంద్‌లు మాట్లాడుతూ గ్రంథాలయాల పట్ల అవగాహన కలిగించేందుకు వారోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల గ్రంథాలయల కన్వీనర్ రామభద్రరాజు, గమ్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వేమలి చైతన్య బాబు, వైస్ ప్రిన్సిపాల్ మూర్తి, అధ్యాపకులు హరికృష్ణ, లైబ్రేరియన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు తీసుకోవాలి

విశాలాంధ్ర - వంగర: వంగర మండలంలో ధాన్యం కొనుగోలు చేసే 9 రైస్ మిల్లర్స్ శనివారం లోపు బ్యాంకు గ్యారంటీలు తీసుకోవాలని వంగర తహాశీల్దార్, వ్యవసాయ అధికారి తట్టి కోట కన్నబాబు, సిఎస్‌డిటి బి.ఈశ్వరరావు మిల్లర్లకు సూచించారు. శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో రైస్ మిల్లర్స్‌తో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ మిల్లర్లకు ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైస్ మిల్లుల్లో పనిచేసి హమాలీలను మిల్లర్లు సిద్ధంగా చేసుకోవాలన్నారు. ధాన్యంతో వచ్చిన మిల్లర్లు వాహనాలలో వెంటనే అప్లోడ్ చేసుకొని రైతులకు రసీదులు ఇచ్చే విధంగా సహకరించాలన్నారు. మిల్లర్లు వాహనాలు రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టి బస్తాలకు పట్టి మిల్లులకు తరలించాలని కోరారు. ధాన్యం తేమ రేటు 17 శాతం మించరాదన్నారు. మూడు రోజుల్లో మండలంలో తొమ్మిది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని వ్యవసాయాధికారి తట్టికోట కన్నబాబు, సిఎస్‌డిటి ఈశ్వరరావు అన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ సీఈవో పోలినాయుడు, ఆర్ఐ ఈశ్వరరావు, రైస్ మిల్లర్లు శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీ, విజయలక్ష్మి మోడరన్ రైస్ మిల్, జై గురునాథ రైస్ మిల్, శ్రీ కనక మహాలక్ష్మి రైస్ ఇండస్ట్రీ, శ్రీ లక్ష్మి శ్రీనివాస రైస్ ఇండస్ట్రీ, శ్రీ సాయి వెంకట దుర్గా మోడరన్ రైస్ మిల్, శ్రీ కృష్ణ రైస్ ఇండస్ట్రీ, శ్రీ సీతా రామ మోడరన్ రైస్ మిల్, శ్రీ లక్ష్మి కార్తికేయ మోడరన్ రైస్ మిల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రలో 70% స్థానికులకు ఉద్యోగాలు కేటాయించాలి

ఐక్యవేదిక నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ప్రపంచ వాణిజ్య ఒప్పంద పరిశ్రమలలో ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు 70 శాతం స్థానిక ఉద్యోగాలు కేటాయించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాల ఐక్యవేదిక నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఐక్యవేదిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేతలు చోడి ఆదినారాయణ, రొంగలి రామారావు, ఇప్పిలి రామారావు, బూర ఐశ్వర్య యాదవ్, లాయర్ కరీం, దిమిలి పైడిరాజు తదితరులు మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు, దాదాపు 10 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశంపై సంతోషం వ్యక్తం చేశారు. అయితే ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతం కావడంతో, రాబోయే పరిశ్రమల్లో స్థానిక యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఉత్తరాంధ్రలో వ్యవసాయ, హస్తకళలపై ఆధారపడి జీవించే వారు 80 శాతానికి పైగా ఉన్నారని, చదువుకున్న యువతకు ఉద్యోగాల లభ్యత లేక వలసలు పెరుగుతున్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. వలసలు తగ్గాలంటే స్థానిక కోటా కింద 70 శాతం ఉద్యోగాలు కేటాయించటం అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అలబోని భానుప్రసాద్, చెలికి లక్ష్మణరావు, పి.షణ్ముఖరావు, వి.నాగేశ్వరరావు తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

18న కార్తీక వనసమారాధన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18 మంగళవారం కార్తీక వనసమారాధన నిర్వహించనున్నట్టు సంఘం అధ్యక్షులు రవ్వా శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆర్యవైశ్య సంఘం కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో కార్తీక సమారాధన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సారిపల్లి లోని గణపతి నీడి గార్డెన్స్ వద్ద ఏర్పాటు చేస్తున్న ఈ సమారాధనకు సంఘం గౌరవ అధ్యక్షులు కోలగట్ల వీరభద్రస్వామి, చైర్మన్ నారాయణం శ్రీనివాస్ హాజరువుతారని తెలిపారు. సంఘం కార్యదర్శి కాపుగంటి రవి మాట్లాడుతూ సుమారు 10 వేల మంది ఆర్యవైశ్యులు పాల్గొంటారని, ఉదయం 10 గంటల నుండి సామూహిక సత్యన్నారాయణ స్వామి వ్రతాలు జరుగుతాయని చెప్పారు. కార్యక్రమంలో కోశాధికారి ఆరిశెట్టి వేణుగోపాల్, ఏడుకొండలు, పచ్చిగుళ్ల రామ, మాచర్ల చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర ట్రైనింగ్

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరంలో పాత ఎంపీడీవో ఆఫీస్ నందు శుక్రవారం ఉల్లాస్ అక్షర ఆంధ్ర ట్రైనింగ్ కార్యక్రమం వాలంటరీ టీచర్లకు జరిగింది. ఈ కార్యక్రమం ఏపీఎం నారాయణరావు అధ్యక్షతన జరిగింది. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ పరిపాలన అధికారి పుష్ప హాజరై ఆమె మాట్లాడుతూ నిరక్షరాస్యులైన మహిళలు గ్రామైక్య సంఘాలలో ఉన్న మహిళలకు చదువు నేర్పించడమే ఈ ఉల్లాస కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమం వలన మహిళల్లో అక్షరాస్యత పెరుగుతుందని అన్నారు. అనంతరం విజయనగరం నుండి వచ్చిన ట్రైన్ జయరాం మాట్లాడుతూ 100 రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నారాయణరావు, ఎంఈఓ విమలమ్మ, వెలుగు సీసీలు మూర్తి, రాము నాయుడు, సత్యనారాయణ, శేఖర్, కైలాస్, అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల పరిశుభ్రతకు ప్రాధాన్యత నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి

విశాలాంధ్ర - విజయనగరం: పార్కుల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నిస్తున్నట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో శుక్రవారం ప్లాంటేషన్ సిబ్బంది నగరంలో పలు పార్కులను పరిశుభ్రపరచి వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ ప్రక్రియను ఉద్యాన శాఖ ఏడి సంతోష్ కుమార్ పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆచంట గార్డెన్, అయ్య కోనేరు, గాంధీ పార్కు వద్ద చేపడుతున్న పారిశుధ్య విధానాలను గమనించారు. అయ్య కోనేరు వాకింగ్ ట్రాక్‌ను పరిశుభ్రపరిచి వాకర్స్‌కు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు.

మన డబ్బు-మన లెక్కలు అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - మెరకముడిదాం: మండలం బుదరాయవలస గ్రామంలో గ్రామ సంఘం వీవో బాలి లక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించరు. మన డబ్బు మన లెక్కలు కార్యక్రమం పై ఎస్ హెచ్ జి సభ్యులు కు అవగాహన కల్పించడం జరిగింది. సంఘం ఆర్థిక లావీదేవాలు మొబైల్ యాప్ ద్వారా మన డబ్బు- మన లెక్కలు తెలుసుకొనే అవకాశాన్ని సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం, సీసీలు, వివోఏలు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-గరివిడి : గరివిడి: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 13వ తేదీన గరివిడిలో జరిగిన శ్రీరామ్ జూనియర్ కళాశాల వాలీబాల్ ఛాంపియన్‌షిప్-2025 పోటీలలో విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా బహుమతి ప్రదానోత్సవంలో ఆదిత్య కళాశాల మొదటి స్థానం, శ్రీరామ్ జూనియర్ కళాశాల ద్వితీయ స్థానం, శ్రీనివాస జూనియర్ కళాశాల తృతీయ స్థానం సాధించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి. ఎస్. రాఘవులు విజేతలను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, చదువు కష్టపడి చదవడం కాదని, ఇష్టపడి చదవాలన్నారు. సి.ఐ. జి.శంకర్రావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు ఎంతో శ్రమిస్తారన్నారు. కార్యక్రమంలో శ్రీరామ్ జూనియర్ కాలేజ్ సెక్రటరీ బి.రవి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ పి.సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎ.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్.సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గరివిడి లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటలో జీరో టిల్లైజ్ విధానం

విశాలాంధ్ర - డెంకాడ: మండల కేంద్రంలోని చొల్లంగిపేట గ్రామంలో శుక్రవారం దంతులూరి విజయభాస్కర రామరాజు పొలంలో మొక్కజొన్న పంటలో జీరో టిల్లైజ్ విధానంను జిల్లా వనరుల కేంద్రం డిడి భారతి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ నాగభూషణరావు, మండల వ్యవసాయ అధికారి టి సంగీత ఆధ్వర్యంలో వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నాగ భూషణ్‌రావు మాట్లాడుతూ మొక్కజొన్న పంట లో జీరో టిల్లైజ్ విధానం వేయడం వల్ల విత్తన ఖర్చు తగ్గడంతో పాటు దుక్కు చేయడానికి అయ్యే ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినతాడివాడ గ్రామ సర్పంచ్ లక్ష్మణరావు, వ్యవసాయ విస్తరణ అధికారి బి.రామకోటి, గ్రామ వ్యవసాయ సహాయకులు రాంబాబు శాలిని పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజీ 3
విజయనగరం
శనివారం, 15, నవంబర్ 2025

పుస్తక పఠనంపై విద్యార్థులు ఆసక్తి కనపరచాలి

ఎంఈఓ లక్ష్మణ దొర

విశాలాంధ్ర-బాడంగి: పుస్తక పఠనం పై విద్యార్థులంతా ఆసక్తి కనపరచాలని బాడంగి ఎంఈఓ లక్ష్మణ్ దొర అన్నారు. స్థానిక గ్రంథాలయంలో ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో కొంత సమయం గడిపిన ఎడల ఎన్నో విజ్ఞానకరమైన విషయాలు తెలుసుకో వచ్చున్నారు. స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులక కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ బాడంగి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ముఖ్య సభ్యులు, ఉపాధ్యాయులు వై. రవి బాబు , ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాడంగి సర్పంచ్ కండి రమేష్, బాడంగి మండల విద్యా శాఖాధికారి లక్ష్మణ దొర, బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీమతి విజయకుమారి హాజరయ్యారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూల మాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన ఘావించి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి ముఖ్య అతిథుల చేతులు మీదుగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులతో కేక్ కటింగ్ చేయించి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం బాడంగి గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించే కార్యక్రమాలకు సంబందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అతిథులు గ్రంథాలయాలు ప్రాముఖ్యత వాటిని ఏవిధంగా వినియోగించుకోవాలి తమ అనుభవపూర్వకమైన విషయాలు ద్వారా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాఠకులు ముగడ పుస్తక పంపిణీ కేంద్రం నిర్వాహకులు సత్యం, బాడంగి గ్రంథాలయం విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శనలో ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని నల్లబిల్లి మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి తెలుగు, ఇంగ్లీషు పాఠాలు చదివించడం, డిక్టేషన్ నిర్వహించడం, అలాగే చతుర్విధ ప్రక్రియలు చేయించడం ద్వారా బోధన స్థాయిని అంచనా వేశారు. తదుపరి విద్యార్థుల వర్క్‌బుక్స్ ను పరిశీలించి, ఎస్ ఏ -1 పరీక్షలు సక్రమంగా నిర్వర్తించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి పాల్గొన్నారు.

కొర్లాం బూత్ లెవెల్ అధ్యక్షులు గా బొండా

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో కొర్లాం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ బూత్ లెవెల్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. బూత్ లెవెల్ కమిటీ అధ్యక్షులు గా కొర్లాం గ్రామానికి చెందిన బోండా సుందర్రావు, ఉపాధ్యక్షులు గా బూర్లె శ్రీనివాసరావు ని ఎన్నుకున్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ బూత్ లెవెల్ కమిటీ ఎన్నికలు జరపడం తెలుగు తమ్ముళ్లో జోష్ మొదలైంది. కొర్లాం బూత్ లెవెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శిగా బూర్లె బుచ్చం నాయుడు ఎన్నికయ్యారు. ఈయన గతంలో కొర్లాం సర్పంచ్ గా పనిచేసి ఉన్నారు. అదేవిధంగా కార్యదర్శులుగా మన్నెల అప్పన్న, సిరియాల దుర్గాప్రసాద్, పొదిలాపు జనార్దన్ రావు, జనరల్ సెక్రటరీగా ఉత్తరావల్లి ధనుంజయ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గొర్లె తవిటి నాయుడు ఎన్నికయ్యారు. బూత్ లెవెల్ కమిటీలు ఎన్నిక కావడం పట్ల తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, మండల పార్టీ కార్యదర్శి కెంగువ ధనంజయ, మండల పార్టీ ఉపాధ్యక్షులు సన్యాస నాయుడు, తదితరులు కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

కొట్టాం హైస్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు..

విశాలాంధ్ర -శృంగవరపుకోట (రూరల్) : మండలంలో కొట్టాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.విజయ రాంకుమార్ మరియు ఉపాధ్యాయులు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు రహీం షేక్ లాల్ మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జీవిత విశేషాలను మరియు బాలల దినోత్సవం గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్ పి. విజయ రాంకుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఇప్పలవలసలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో 29 పంచాయతీల్లో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు ఇప్పలవలసలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం జరుగునని మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు తెలిపారు. ఉదయం 9 గంటలకు గ్రామంలో వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతపై, సమాజ ఆరోగ్యం కోసం మంచి పారిశుద్ధ్య నియమాలను పాటించడం పై అవగాహన అనంతరం ర్యాలీ ప్రతిజ్ఞ మానవహారం నిర్వహించబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి తప్పక అందరూ హాజరు కావాలని కోరారు.

ఎంఆర్ఐ టు గా అలజంగి ఈశ్వర రావు

విశాలాంధ్ర-వంగర: మండల రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ గా అరసాడ వీఆర్ ఓగా ఇంతవరకూ పనిచేస్తున్న అలజంగి ఈశ్వరరావును నియమించారు. ఈయన్ని ఎంఆర్ఐ గా వంగర తహశీల్దార్ నియమించినట్లు కొత్తగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా నియమితులైన ఈశ్వర రావు ఈ విషయాన్ని వెల్లడించారు. ఈశ్వర రావు వి ఆర్ ఓ గా సుమారుగా గత కొన్ని సంవత్స ఇక్కడ పనిచేస్తున్నారు. ఈయన ముందుగా2002 నుంచి 2007 వరకూ పంచాయతీ కార్యదర్శి గాపనిచేసినట్లు వివరించారు. 2007 నుంచి 2025 వరకూ వీ ఆర్ ఓగాపనిచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఎం ఆర్ ఐ గా గురువారం నుంచిబాధ్యతలు స్వీకరించారు. ఈయన మండలంలో 17 గ్రామాలకు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా వ్యవహరించనున్నారు. ఎంఆర్ఐ ఓస్ రామారావు 20 గ్రామాలుకు అప్పగించారు. ఇంతవరకూ రామారావు ఒక్కరే ఎం ఆర్ ఐ గా పనిచేసేవారు. కొత్తగా అరసాడ వి ఆర్ ఓ గా పనిచేస్తున్న అలజంగి ఈశ్వ ర రావు ను నియమించటం వల్ల తహశీల్దార్ తనను నియమించినట్లు ఈశ్వర రావు తెలిపారు.

తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

ఉప విద్యాశాఖధికారి కే.వీ.రమణ

విశాలాంధ్ర-డెంకాడ: దివ్యాంగ పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని జిల్లా ఉప విద్యాశాఖధికారి కే వీ రమణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలోని భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకారణాలకై వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించారు. జిల్లా సమగ్ర శిక్షా, విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజయనగరం, నెల్లిమర్ల నియోజకవర్గాల పరిధిలోని మండలాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖధికారి మాట్లాడుతూ సాధారణ పిల్లల వలే వీరిలో కూడా సమర్థ్యలు ఉంటాయన్నారు. వీటిని గుర్తించి ప్రోత్సహించాలనిఆయన కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా సహిత విద్యా సామాన్వయ కర్త ఎస్. సూర్యారావు మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగ విద్యార్థుల పలు రకాల ఉపకార వేతనాలు వారి తల్లిదండ్రుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య నిర్ధారణ శిబిరానికి విజయనగరం, నెల్లిమర్ల, పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండలాల నుండి 160 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో 135 మంది విద్యార్థులు వివిధ రకాల ఉపకారణాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారులు ఆర్. కృష్ణ, బీ. పాపి నాయుడు, ఎమ్. రమణమూర్తి, సహిత విద్య సహా కోఆర్డినేటర్ ఎమ్. భారతి, పలువురు దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు, నాలుగు మండలాల ఐ ఈ ఆర్ పీ లు, ప్రత్యేక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారదర్శకపాలన అందించేందుకే "ప్రజాదర్బార్"

ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-కొత్తవలస: పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం ద్వారా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పారదర్శకతతో వేగంగా ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి కృషిచేస్తోందని.. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలనే సదుద్దేశ్యంతోనే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. కొత్తవలస తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.అప్పలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారాల వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్వయంగా ప్రజల నుండి ఎమ్మెల్యే ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను తెలుసుకుని పరిష్కారదిశగా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. పౌరుల ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు తీసుకుని, పరిష్కారం జరిగే వరకు పర్యవేక్షించవలసినదిగా సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం నిర్వహించిన ప్రజాదర్బార్ కు విశేష స్పందన లభించింది. కొత్తవలస మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఇళ్ల స్థలాలు, ఇళ్ళు, భూ సమస్యలు, ఎలక్ట్రికల్, ఇరిగేషన్, రోడ్లు, కాలువల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు, పెన్షన్స్, వ్యవసాయ సంబంధిత సమస్యలపై భారీ ఎత్తున ప్రజలు అర్జీలను చేసుకున్నారు.

కలెక్టర్ కొట్టారు గ్రామ సందర్శన

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం కొట్టారు గ్రామంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.రాం నారాయణరెడ్డి వచ్చి గ్రామంలో ఖరీఫ్ పంటకు సంబంధించి 2025లో పంట నమోదుకు సంబంధించి రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సూపర్ చెక్ చేయడానికి వచ్చారు. గ్రామ రైతు వేమలి శ్రీనివాసరావు వేసిన వరి పంటను వివరాలను తనిఖీ చేశారు. అలాగే ఆ రైతుకు చెందిన మామిడి తోటను పరిశీలించారు. అనంతరం తరువాత కొండ తామరపల్లి గ్రామంలో జగన్నాథరాజు అనే రైతు పండించిన టమాట పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చిట్టి బాబు, ఏడిఏ నాగభూషణం, మండల తాసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, ఎంఏఓ, హెచ్ ఓ ఇతర అధికారులు సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామ పంచాయతీ సచివాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

శాఖ గ్రంథాలయ అధికారి స్వర్ణ కుమార్ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -బొబ్బిలి: పట్టణం జెండా మహల్ జంక్షన్ వద్ద శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి స్వర్ణ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20 వరకు జరుగు గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. శుక్రవారం ఎం వి వరలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రతాజ్ఞ చదించారు. అనంతరం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

జామిలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి

విశాలాంధ్ర -జామి: మండల కేంద్రమైన జామిలోని కొత్తలి వారి రామకోవెల జంక్షన్‌లో ఉన్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఎస్‌కోట నియోజకవర్గ ఇన్‌చార్జి డా. గేదెల తిరుపతి పూలమాలలు వేసి నెహ్రూ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ జయంతిని ప్రభుత్వం బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోని అప్పారావుతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంచిపెట్టారు.

ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి

డి.బి. ఎస్ .యు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. చిట్టిబాబు డిమాండ్



విశాలాంధ్ర విజయనగరం టౌన్ : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీల ఆర్థిక అభివ ృద్ధికి అనేకమైన పథకాలు అమలు జరుగుతూ ఉండేవని గత ప్రభుత్వ హయాంలో 29 పథకాలు రద్దుచేసి దళితుల ఆర్థిక అభివ ృద్ధికి అన్యాయం జరిగిందన్నారు. ఇప్పుడు వచ్చిన ఈ కూటమి ప్రభుత్వము, రద్దు చేయబడిన పథకాలను పునరుద్ధరించాలని, బడ్జెట్లో ఎస్సీల సంక్షేమానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, నిర్వీర్యం అవుతున్న ఎస్సీ కార్పొరేషన్ బలోపేతం చేయాలని, భూ కొనుగోల పథకం ఎస్సీ మహిళలకు భూమి కొని ఇవ్వాలన్నారు. 2025 లో ఇచ్చిన వార్షిక యాక్షన్ ప్లాన్ అమలు తక్షణమే చేసి ఎస్సీ నిరుద్యోగులను ఆదుకోవాలని, 2019 బి 2020 సంవత్సరంలో ఎన్ ఎస్ ఎఫ్ డి సి క్రింద ఇచ్చిన కార్ల లోను రుణమాఫీ చేయాలని, కరోనా సమయంలో ఇచ్చిన కార్లు ఉపాధి లేక బేరాలు దొరకక అప్పుల పాలై వారి జీవితాలను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు . నిరుద్యోగులకు స్వయం ఉపాధి నిమిత్తము ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, ఎస్సీ ఎస్టీ అత్యాచారాల బాధితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక రుణాలు మంజూరు చేసి బాధితులు ఆదుకోవాలని ,ఎస్సీ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల బాబు, వై బాలయ్య, పేరు బండి సత్యవతి, గణపతమ్మ ,జొన్నాడ చెన్నారావు తదితరులు పాల్గొన్నారు

బీహార్ ఎన్నికల విజయం పై హర్షం వ్యక్తం చేసిన మిత్తిరెడ్డి మధుసూదనరావు

విశాలాంధ్ర-రాజాం: భారతీయ జనతా పార్టీ విజయనగరం పార్లమెంటరీ జిల్లా సీనియర్ నాయకులు మిత్తిరెడ్డి మధుసూదనరావు మాట్లాడుతూ "చిల్డ్రన్స్ డే"సందర్భంగా బాల, బాలికలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం బీహార్ ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ ఆ రాష్ట్ర ప్రజలకు, క్షేత్రస్థాయిలో పనిచేసిన బిజెపి క్రియాశీలక కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు, ఈ ఫలితాలు నరేంద్ర మోడీ నాయకత్వానికి, దేశ సమగ్రతకు, బీహార్ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు, ఆ రాష్ట్రంలో వలసలు తగ్గి, ఉద్యోగ, ఉపాధి కల్పనలు మెరుగవుతాయి అన్నారు, త్వరలో దేశంలో వివిధ రాష్ట్రాలలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయన్నారు, నరేంద్ర మోడీ నాయకత్వంలో 2047 సంవత్సరానికి భారతదేశం "విశ్వ గురువుగా" మారుతుంది అన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీస్కూల్ పిల్లలతో బలోపేతం చేయాలి

విశాలాంధ్ర -జామి: అంగన్ వాడీ కేంద్రాలను ప్రీస్కూల్ విద్యార్థులతో బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈమేరకు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు కలిసి పంచాయతీకార్యాయానికి శుక్రవారం తమ వినతిపత్రాన్ని అందజేసారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు బి. కనకమహాలక్ష్మి మాట్లాడుతూ 3నుంచి 6 ఏళ్ళలోపు పిల్లలను అంగన్‌వాడీలలో ఉండేలా చూడాలన్నారు. ప్రీస్కూల్ చిన్నారులకు తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, మెనూ క్వాంటిటీ పెంచాలని కోరారు. ప్రీస్కూల్ విద్యార్థులకు టై, బెల్టు, యూనిఫాం ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు అదనపు పనులు అప్పగించరాదని, ఆన్‌లైన్ వర్క్ తగ్గించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఎంపీపీ ఇప్పిలి వెంకట నర్సమ్మ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి మండల ప్రజా పరిషత్, కార్యాలయము నందు మండల అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. చీపురుపల్లి మండలం యొక్క 2025-26సం. సవరణ బడ్జెట్ మరియు 2026-27సం. అంచనా బడ్జెట్ ఆమోదం కొరకు మండల అధ్యక్షులు ఇప్పిలి వెంకట నరసమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేసమునకు మండల ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి ఐ.సురేష్, పరిపాలనాధికారి టి.ప్రవీణ్ కుమార్ మరియు మండల స్థాయి అధికారులు హాజరైనారు.

ఘనంగా జరిగిన జాతీయ బాలల దినోత్సవం



విశాలాంధ్ర-గంట్యాడ: నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ వెలుగులని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి విమలారాణి అన్నారు. శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మోడల్ స్కూల్ లో గంట్యాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఉమాభారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ విమల రాణి మాట్లాడుతూ ఈ బాలల దినోత్సవం పండగ పిల్లల పండగని పిల్లలందరూ సంతోషంగా ఉత్సాహంగా ఉండాలన్నారు బాల్యంలో ఆడుకోకపోతే చదువులోనే ఉండిపోతే బాల్యంలో ఉండే మధురస ృతులు కోల్పోతారని అందుకే చదువుతోపాటు మనసుకు ఉల్లాసం కలిగించే విధంగా ఆట పాటలు పనులు కూడా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీయూ లక్ష్మి స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్ రామక ృష? రావు బెజ్జ పురం ఎన్జీవో ఝాన్సీ రాణి ఐసి డి ఎస్ సూపర్వైజర్ లు గాయత్రీ దేవి పద్మ గ్రామ పెద్ద చిన్న రామ నాయుడు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన జ్యోతి స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాజాం: రాజాం జ్ఞాన జ్యోతిలో బాలల దినోత్సవం గురువారం నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరిస్తూ నృత్యాలు, పాటలు, స్కిట్లు, సాంస్క ృతిక కార్యక్రమాలతో అలరించారు. చిన్నారుల సందడి, వారి వినూత్న ప్రదర్శనలు సందర్శకులను, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, "బాలల ప్రతిభను వెలికి తీసే వేదికగా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి. పిల్లల ఆనందమే మా శక్తి" అని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భారీగా పాల్గొన్నారు.

ప్రతీ సమస్య పరిష్కార దిశగా కృషి

విశాలాంధ్ర-భోగాపురం : ప్రతీ సమస్యను ప్రత్యేక చొరవతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగారాజు అన్నారు. మండలంలో పోలిపల్లి గ్రామంలో శుక్రవారం అయన ఇంటివద్ద ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భూ సమస్యలు, విమానాశ్రయ నిర్వాసితుల ఫిర్యాదులు,సి.సి రోడ్లు,కాలువల సమస్యలు,గ్రామాల్లో మౌలిక వసతులు పై వినతులు అందాయి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రతి సమస్యను సంబంధిత అధికారులకు చేరవేసి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్తీక సమారాధన సర్వసభ్య జడ్పీ చైర్మన్ పలువురికి సన్మానం

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్తీక సమారాధన మరియు సర్వసభ్య సమావేశంలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్ని శ్రీను) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో..జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కొంతమంది సీనియర్ సభ్యులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో చీపురుపల్లి ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంత్ , జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు , వలిరెడ్డి లక్ష్మణ్ ,గవిడి సురేష్, కర్రోతు ప్రసాద్, రిటైర్డ్ పెన్షన్ సభ్యులు ఇతర ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు..

విశాలాంధ్ర-చీపురుపల్లి : జిల్లా గ్రంథాలయ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో చీపురుపల్లి శ్రీనివాస జూనియర్ కాలేజీలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఘనంగా శుక్రవారం నాడు జరిగాయి .గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయాలు విద్యార్థులులి "అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సేవా సంఘం అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, గమ్యం స్వఛరేద సేవా సంస్థ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని ,ప్రతి విద్యార్థిని విద్యార్థి తప్పనిసరిగా గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం చేసి జ్ఞాన సంపన్నులు కావాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా క్రీస్తుశేషులు రెడ్డి రమణ కి నివాళులు అర్పించారు .కళాశాల ప్రిన్సిపల్ ఏడిఎన్ఎస్ వి, ప్రసాద్ మాట్లాడుతూ రెడ్డి రమణ మొబైల్ బైక్ లైబ్రరీ గొప్పతనం అతని సేవా కార్యక్రమాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్పి ఓ లు .వెంకటరమణ ,సుబ్రహ్మణ్యం ,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

మధుమేహ దినోత్సవం సందరరేగా సాయి ఆర్థో ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్నంలో ర్యాలీ జరిగింది. సాయి ఆర్థో ఆసుపత్రి ఎండి డాక్టర్ శ్రీరామమూర్తి, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందరరేగా డాక్టర్ శ్రీరామమూర్తి మాట్లాడుతూ మధుమేహ రోగులు సరైన ఆహారపు అలవాట్లతో నిరంతరం వ్యాయామంతో మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని సూచించారు. పట్నంలోని సాయి ఆసుపత్రి వద్ద ప్రారంభమైన ఈర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ ,మయూరి జంక్షన్, తోటపాలెం మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ కి తిరిగి చేరుకొని ,సాయి ఆసుపత్రి వద్ద ముగిసింది. ర్యాలీలో మధుమేహం వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కరపత్రాలను నర్సింగ్ విద్యార్థినులు పంపిణీ చేశారు.

ఆదిత్య కళాశాలలో గ్రంథాలయ వారో వేడుకలు.

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో ఉన్న ఆదిత్య డిగ్రీ, పి జి కళాశాలలో శుక్రవారం జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర లైబ్రరీ సైన్స్ డైరెక్టర్ మెంబర్ డాక్టర్ విజె సోమశేఖర రావు, రిటైర్డ్ హై స్కూల్ హెడ్మాస్టర్ డిసర్వేశ్వరరావుహాజరయ్యారు. ఈ సందరరేగా వారు గ్రంథాలయాల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజు పుస్తక పఠనం చేయాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బి దామోదర్ రావు మాట్లాడుతూ ఈ నెల 4 నుండి 20 వరకు వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థులకు డ్రాయింగ్, ఎస్సే రైటింగ్, క్విజ్ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో కళాశాల తరపున ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆర్ నవీన్ కుమార్, ఏ విక్రమ్, వేణుగోపాలరావు, టి శివ, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన జెడ్పీ చైర్మన్ చిన్నశ్రీను



విశాలాంధ్ర-చీపురుపల్లి: రెండురోజుల క్రితం చీపురుపల్లి లో వైస్సార్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక నిరసన ర్యాలీ లో ప్రమాద వసాత్తు కాలువిరిగి చీపురుపల్లి బాపూజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పర్ల గ్రామానికి చెందిన శిరెల పాపినాయుడు ని శుక్రవారం విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు స్థానిక నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మీసాల వరహాలనాయుడు తో కలిసి పరామర్శించారు,డాక్టర్ తో మాట్లాడి అతని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు, అతనికి మంచి చికిత్స అందించి తొందరగా కోలుకునే విదంగా చికిత్స అందించాలని కోరారు,అలాగే అతనికి హాస్పిటల్ లో కావలిసిన సహాయ సహకారం అందించాలని అతను కోలుకుని ఇంటికి తిరిగి వెళ్లే వరకు స్థానిక వైస్సార్ పార్టీ నాయకులు అతనికి సహాయ సహకారాలు అందించాలని కోరారు,ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు , జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం,జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, పతివాడరాజారావు,రేవల్ల సత్తిబాబు, గవిడి సురేష్, వలిరెడ్డి లక్ష్మణ రావు, కోరుకొండ దాలయ్య,ముజకీర్,కర్రోతు ప్రసాద్ ,వెంకీ, రాంకీ పాల్గొన్నారు.

ఎస్.కార్పోరేషన్ చెందిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టండి

- ఎస్.సి. కార్పోరేషను చెందిన స్థలం పరిశీలన

-.పి.మాదిగ వేల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్పర్సన్ డా.ఉండవల్లి శ్రీదేవి



విశాలాంధ్ర-విజయనగరం: ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎస్.సి. కార్పోరేషనుకు చెందిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఎస్.సి. కార్పోరేషను అధికారులు చర్యలు చేపట్టాలని ఎ.పి.మాదిగ వేల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్పర్సన్ డా.ఉండవల్లి శ్రీదేవి ఆదేశించారు. శుక్రవారం ఎస్.సి. కార్పోరేషనుకు చెందిన పూల్ బాగ్ లోని షాపులను, ఆర్టిసియన్ కాంప్లెక్స్ కు 1995లో వేణుగోపాలపురం కేటాయించిన స్థలంను ఆకస్మిక తనిఖీ చేసి, ఆస్తులను ఆమె పరిశీలించారు. ఎస్.సి. కార్పోరేషను ద్వారా ఋణంలు తీసుకున్న లబ్ధిదారులు సకాలంలో చెల్లిచేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎ.పి.మాదిగ వేల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరక్టర్లు డోక్కా నాగభుషణం, ఈతులపాక సుజాత, ఎస్.సి. కార్పోరేషను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు రాధకుమారి, ఎస్.సి. కార్పోరేషను అధికారులు, సిబ్బంది, అభిమానులు, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గోన్నారు

బాలలు ఆసక్తిని గమనించి ఆయా రంగాల్లో ప్రోత్సహించాలి

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : స్థానిక కంటోన్మెంట్ లోగల పోలీసు వెలోర్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనం నిర్వహించగా, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ - భారత మొట్ట మొదటి ప్రధాని అయిన చాచా నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని, ఆయన ఏ కార్యక్రమానికి వెళ్ళిన పిల్లలను తరుచూ కలుస్తూ, వారితో ముచ్చటించే వారన్నారు. నెహ్రూ మంచి విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, ప్రధానిగా భారత దేశానికి విశేషమైన సేవలందించారన్నారు. చాచా నెహ్రూకు బాలల పట్లగల ప్రేమాభిమానాల కారణంగా ఆయన జన్మ దినాన్ని బాలల దినోత్సవంగాపరిగణించారన్నారు. చదువంటే అంటే కేవలం విద్యార్థులకు పాఠాలను చెప్పడమే కాకుండా, భవిష్యత్తులో వారికి ఉపయోగపడే విషయ పరిజ్ఞానాన్ని అందించాలని, తద్వారా వారి ఉన్నతికి సహాయపడాలన్నారు. బాలల ఆసక్తిని గమనించి, ఆయా రంగాల్లో ఉన్నతంగా ఎదిగేందుకు వారినిప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిత్వ వికాశానికి మెరుగు పర్చుకొనే విధంగా సమన్వయం చేస్తూ, ఉపాధ్యాయులు ఉన్నత విద్యను అందించాలన్నారు. విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకున్నా, వాటిలో నిష్ణాతులుగా ఎదిగేందుకు ప్రయత్నం చేయాలన్నారు. నేడు అన్ని రంగాల్లోను అవకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకొని, రాణించాలన్నారు. బాలల దినత్సోవం సందరరేగా స్కూల్ లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ బహుమతులను ప్రదానం చేసారు. అనంతరం, విద్యార్థులకు జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి. నాగేశ్వరరావు, చాక్లెట్స్, బిస్కెట్స్ పంచి పెట్టి, విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాలల దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన న ృత్యాలు, విద్యార్థుల వేషధారణ ఆహ్వానితులను, తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, టి.శ్రీనివాసరావు, హెచ్.ఎం. సంధ్య, ఆర్.ఎస్.ఐలు వర ప్రసాద్, సూర్యనారాయణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు, జరిమాన

ఎస్పీ ఎ.ఆర్. దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం జిల్లా ఎల్. కోట పోలీసు స్టేషన్లో 2021 సం.లో జరిగిన భూతగాదాల వల్ల ఎల్.కోట మండలం రేగ గ్రామానికి చెందిన వ్యక్తిని అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కొడవలి , కర్రలతో దాడి చేసి హత్య చేసారు. ఈ కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు రూ.3000/- ల జరిమాన విధిస్తూ విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. బబిత తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. ఎల్.కోట మండలం రేగ గ్రామానికి చెందిన గొల్ల ఈశ్వరరావు (45 సం.లు)కు అతని సోదరుడికి భూతగాదాలు జరుగుతుండేవరన్నారు. ఈ విషయమై జూలై 25, 2021 లో అన్నయ్య గొల్ల విశ్వనాధం , కుటుంబ సభ్యులు ఇంట్లోకి ప్రవేశించి గొల్ల ఈశ్వరావుతో గొడవ పడి, కొడవలి , కర్రలతో దాడి చేసి హత్య చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై మ ృతుడి కొడుకు గొల్ల బాలాజీ ఎల్. కోట పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎల్.కోట ఎస్ఐ కె. లక్ష్మణ రావు కేసు నమోదు చేయగా, అప్పటి ఎస్.కోట సిఐ ఎస్.సింహాద్రి నాయుడు దర్యాప్తు చేపట్టి, విచారణ చేసి, నేరంకు పాల్పడినట్లుగా ఎల్.కోట మండలం రేగ గ్రామానికి చెందిన నిందితులు ఎ-1 గొల్ల అప్పారావు (35 సం.లు), ఎ-2 గొల్ల విశ్వనాధం (61 సం.లు), ఎ-3 గొల్ల దేముడమ్మ (45 సం.లు), ఎ-4 గొల్ల లక్ష్మి (30 సం. లు) లను అరెస్టు చేసి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసు విచారణలో ఉండగా నిందితుడు ఎ-1 గొల్ల అప్పారావు (35 సం.లు) మరణించగా, మిగిలిన ముగ్గురు నిందితులపై (ఎ-2 నుండి ఎ-4) నేరారోపణలు రుజువు కావడంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. బబిత నిందితులకు జీవిత ఖైదు, ఒక్కోకరికి రూ.3000/-ల చొప్పున జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారని తెలిపారు. ఈ కేసులో నిందితులకు శిక్షింపబడే విధంగా సాక్షులకు బ్రీఫ్ చేసి, సాక్ష్యం చెప్పే విధంగా ఎల్.కోట కోర్టు హెడ్ కానిస్టేబులు కే.రమేష్, సి.ఎం.ఎస్. ఎస్ఐ పి.ఈశ్వర రావు సమర్ధవంతంగా పని చేసారన్నారు. పోలీసు వారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం వాదనలు వినిపించగా, ఎస్.కోట రూరల్ సిఐ ఎల్. అప్పల నాయుడు, ఎల్. కోట ఎస్ఐ నవీన్ పడాల్ ప్రాసిక్యూషను జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించారన్నారు. నిందితులు శిక్షింపబడే విధంగా చర్యలు చేపట్టిన పిపి, పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ అభినందించారు.

మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ దీక్షారాంభ్ -25

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : మహారాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో బి.ఫార్మసీ, డి.ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం 'దీక్షారాంభ్ 2025' విజయవంతంగా ప్రారంభించామని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ గిరిజా శంకర్ , ప్రిన్సిపాల్, ఫార్మసీ కళాశాల, ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రతి విద్యార్థిలో క ృషి, నిబద్ధత, మరియు నిజాయితీ వంటి విలువలు ఉండాలని ఇవే భవిష్యత్ విజయాలకు పునాదులు" అని సూచించారు. ప్రముఖ అతిథి డా. బి.ఎస్.ఎన్. రాజు , ప్రిన్సిపాల్, స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ మాట్లాడుతూ భారత ఆర్థికవ్యవస్థలో ఫార్మసీ రంగం ముఖ్యమైన మూడో స్థానాన్ని దక్కించుకుందని, ఫార్మసీ ఒక అవకాశాలతో నిండిన, స్థిరమైన భవిష్యత్తు కలిగించే ప్రొఫెషనల్ కోర్సు" అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగా చేరిన బి.ఫార్మసీ, డి.ఫార్మసీ విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

అమర్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు.

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: పట్టణంలో ధర్మపురి రోడ్డు వద్ద ఉన్న అమర్ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలను నిర్వ హించారు. ముందుగా పాఠశాలలో ఏర్పాటుచేసిన జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందరరేగా డైరెక్టర్ వి ఇందుమతి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని సక్రమ మార్గంలో విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థితికి చేరుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులంతా తల్లితండ్రుల ఆశయాలను ,ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రయత్నం చేయాలన్నారు. ప్రతి ఏటా జవహర్లాల్ నెహ్రూ జయంతి రోజున బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్య తో పాటు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల వారికి అన్ని విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి రాంబాబు వైస్ ప్రిన్సిపాల్ ఏ శారద విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

మధు మేహం దినోత్సవం సందరరేగా డి ఎం హెచ్ ఓ ఆధ్వర్యంలో అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రపంచ మధుమేహం దినోత్సవం సందరరేగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని టి. జీవనరాణి ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, కార్యాలయ సిబ్బందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డయాబెటిస్ వ్యాధి కోసం వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎల్ హెచ్ పి లు, ఏ ఎన్ ఎం, ఆశ లు ప్రజలకు దయాబెటిసైా టెస్టులు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజుల రేగ లోఉన్న నారాయణ పబ్లిక్ పాఠశాలలో శు క్రవారం బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ మోయిద నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా విద్యార్థులకు పలు సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందరరేగా తెలుగు భాషా సేవా సంఘం అధ్యక్షులు రామానాయుడు మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ జయంతి రోజున బాలల దినోత్సవం జరుపుకుంటున్నమన్నారు. విద్యార్థులంతా చిన్ననాటి నుండే అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థులు విద్య ద్వారా సంపాదించిన జ్ఞానాన్ని సొంతానికే కాకుండా సంఘానికి కూడా ఉపయోగించి దేశాభివ ృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్త వినతిపై ఆర్టీసీ అధికారులు చర్యలు

విశాలాంధ్ర-యస్ .రాయవరం : ఎస్ రాయవరం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త సోమిరెడ్డి నూకరాజు రాష్ట్రస్థాయిలో ఇచ్చిన వినతపై రవాణా శాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా రోడ్ రవాణా సంస్థ అధికారులు వినతిపై స్పందించి మండల కేంద్రం ఎస్ .రాయవరం కు వెళ్లే ముఖ్య సెంటరు ధర్మవరం జాతీయ రహదారి వద్ద ఎక్స్ ప్రెస్ బస్సులు నిలిపే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతదని, ఎస్. రాయవరం మీదగా వాకపాడు కర్రివానిపాలెం లింగరాజుపాలెం ఉప్పరాపల్లి ,సర్వసిద్ధి తదితర గ్రామాలకు నర్సీపట్నం, పాయకరావుపేట ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు నడపాలని ఇచ్చిన వినతపై త్వరలో కొత్త బస్సులు వచ్చిన వెంటనే సర్వీసులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు లిఖిత పూర్వకంగా అనకాపల్లి డిపో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గౌరీ నన్ను సామాజిక కార్యకర్త రాజుకు హామీ పత్రాన్ని అందజేశారు.

గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - వి. మాడుగుల : మాడుగులలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంధాలయాధికారి యడ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రంథాలయం ప్రాంగణంలో నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి విద్యార్థులతో చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యాభ్యాసంపై దృష్టి కేంద్రీకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, శ్రీనాధు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను రక్షించే బాధ్యత అందరిపై ఉంది

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందరరేగా డిస్ట్రిక్ట్ చైల్డ్ రైట్స్ ఫోరం, ఎపి ప్రో చైల్డ్ గ్రూపు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన వాల్ పోస్టరును జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందరరేగా జిల్లా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందరరేగా బాలల హక్కులను పరిరక్షించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బాలలు స్వేఛగా జీవించేందుకు, రక్షించేందుకు, అభిప్రాయం వ్యక్తం చేసేందుకు, విద్యను అభ్యసించేందుకు, ఆహారం, ఆరోగ్యం, విశ్రాంతి పొందేందుకు హక్కులను ప్రసాదించిందని, వాటిని పరిరక్షించే బాధ్యత పోలీసుశాఖతోపాటు ప్రజలందరిపైనా ఉందన్నారు. ప్రతీ పోలీసు స్టేషనుల్లో ఒక సబ్ ఇన్స్పెక్టరు స్థాయి అధికారి బాలల హక్కులను పరిరక్షించేందుకు క ృషి చేస్తున్నారు. బాలలు లైంగిక వేధింపులకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఇందుకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహాలకు కారకులైన తల్లిదండ్రులు, పెద్దలు, వివాహాన్ని ప్రోత్సహించిన వారిపైనా చట్టరీత్యా చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ అన్నారు. డిస్ట్రిక్ట్ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ అధ్యక్షులు పి.చిట్టిబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ ఐక్య సమితి 1991సం. లో జరిగిన బాలల హక్కుల ఒడంబడికతో బాలలకు 56 హక్కులు కల్పించబడ్డాయని, అందుకు అనుగుణంగా బాలల రక్షణకు అనేక చట్టాలు తీసుకురాబడ్డాయన్నారు. ముఖ్యంగా బాలలు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివ ృద్ధి చెందే హక్కు భాగస్వామిగా హక్కులు అమలు చేయడంతో బాలల భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిద్దివచ్చునన్నారు. 18సం.లోపు బాలల హక్కులు ఎవరైనా ఉల్లంఘించినా, బాల కార్మికులుగా ఎవరైనా కనిపించినా, బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100కు అందించాలని లేదా బాలల సంక్షేమ సమితి బెంచ్ సభ్యులను సంప్రదించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిస్ట్రిక్ట్ చైల్డ్ రైట్స్ ఫోరం కన్వీనరు పి.చిట్టిబాబు, డి.వి.ఎం.సి. సభ్యులు రాము, డాన్ బాస్కో ప్రతినిధి ఇంద్రజిత్తు గుప్తా, డి.బి.ఎస్.యు. కార్యదర్శి ఎం.పి.రాజు, ట్రైబల్ రైట్స్ ఫోరం అధ్యక్షులు నర్సింహ దొర, క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు జాన్ కెన్నెడీ, డి.బి.ఎస్.యు. ప్రతినిధులు వై.పోలయ్య, గొల్ల బాబు, శ్రీనివాస్ చైల్డ్ రైట్స్ రెస్పాన్స్ సొసైటీ రపతినిధి పీరుబండి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

బీహార్ ఫలితాలు వికసిత భారతానికి విజయ సోపానం

బీహార్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: బీహార్ ఎన్నికల్లో విజయం సాధించిన సందరరేగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం వద్ద విజయోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ మాట్లాడుతూమన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ భూమండలంపై భారతదేశాన్ని ఒక వికసిత భారతదేశంగా ఒక విశ్వ గురువుగా నిలపాలని ఆకాంక్షతో అహర్నిశలు శ్రమిస్తూ నరేంద్ర మోడీ నాయకత్వంపై బీహార్ ప్రజలకు ఉన్నటువంటి నమ్మకానికి నిదర్శనమే ఈ ఎన్నికల ఫలితాలన్నారు.కుల,మత, ప్రాంత, వర్గ విభేదాలకు అతీతంగా వికసిత భారతం వైపు పయనించాలనే ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు ఎన్డీఏ ప్రభుత్వం సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ పతివాడ రాజేష్ , అలాగే జిల్లా పదాధికారులు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు ఫాల్గొన్నారు.

టీడీపీ 26వ డివిజన్ అధ్యక్షుడిగా ముక్కామల శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు

విశాలాంధ్ర-విజయనగరం, ఫోర్ట్: తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలపరచడం లో భాగంగా పట్టణంలోని 26 వ డివిజన్ కమిటీ పదవులను భర్తీ చేసింది. ఈ నేపథ్యంలో కొత్తగా ఎంపికైన డివిజన్ కమిటీ పదాధికారులతో ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు ప్రమాణ స్వీకారం చేయించి వారికి అధికారిక నియామక పత్రాలను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కామల శ్రీనివాసరావు 26వ డివిజన్ అధ్యక్షుడిగా, సరిపల్లి బాబురావు సెక్రటరీగా, లోడగల మాధవ కోశాధికారిగా, అలాగే కడుపు శ్రీను, ఇందలి ధర్మ బూత్ ఇంచార్జిలుగా ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ విస్తరణలో ఈ నియామకాలు కీలక భూమిక వహిస్తాయని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పేర్కొన్నారు. కొత్తగా పదవులు స్వీకరించిన నాయకులు ప్రజలతో సమీపంగా పని చేసి పార్టీ బలపరిచే దిశగా క ృషి చేయాలని సూచించారు.అవసరమైన చోట కార్యకర్తల గొంతు వినిపించేలా, అభివ ృద్ధి సమస్యలు పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి. రాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాలల దినోత్సవం వేడుకల లో సిరమ్మ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: స్థానిక ధర్మపురి ప్రాంతంలోని సిరిసహస్ర రైజింగ్ ప్యాలెస్ లో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తో బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మపురి పరిసర గ్రామాల నుండి సుమారు రెండు వందల మంది బాలబాలికలు వచ్చి పాల్గొన్నారు. అనంతరం కేకు కటింగ్ చేసి చిన్నారులకు స్వయంగా కేకు అందించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, క్రమ శిక్షణ తో పెరిగే నేటి బాలలే రేపటి సమాజానికి మంచి పౌరులు అవుతారన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం బాలల పాత్ర ఎంతో కీలకం అన్నారు.బాలల హక్కులు, వారి భవిష్యత్తు నిర్మాణంలో విద్య ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆనందోత్సవాలు

విశాలాంధ్ర - యల మంచిలి): యల మంచిలి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ పిల్లా రామకుమారి ఆధ్వ ర్యంలో యలమంచిలి పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది వివరాల్లోకి వెళితే బీహార్ లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించింది అందువలన శుక్రవారం నాడు యలమంచిలి భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో కార్యకర్తలులో ఆనందత్సవాల హర్షధ్వనాలు మధ్య పిళ్ళా రమాకుమారి కేక్ కోసి సెలబ్రేట్ చేసుకున్నారు, ఇంతటి ఘన విజయాన్ని అందజేసిన బీహార్ రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు, అనంతరం దిమిలి రోడ్డు కూడలిలో ప్రజలకు స్వీట్లు పంచి పెట్టారు, ఈ కార్యక్రమం లో సైదా బీబీ, పిళ్ళా రామకృష్ణ, అశోక్, ఆడారి చిన్న, పప్పు ఈశ్వర్ రావు, పిట్టా దాసు బాబు, రాజాన సత్యనారాయణ, సుందరపు బాబ్జి, అత్తిలి నూకరాజు, మళ్ల కొండబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.